


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




సంపుటి :04 సంచిక : 359 ఆంధ్ర ప్రదేశ్ సంపాదకులు బి .అనిల్ కుమార్ ఆదివారం జులై 27 2025



# రష్యా చమురుపై ఈయూ ఆంక్షలు...

## భారతీయ షిప్పింగ్ కంపెనీలపై ఎఫెక్ట్

### -రష్యా-ఉక్రెయిన్ యుద్ధం -రష్యాను ఆర్థికంగా బలహీనపరిచేందుకు ఈయూ చర్యలు

### -రష్యాను ఏకాకిని చేయాలనే ప్రయత్నం

యూరోపియన్ యూనియన్ (ఈయూ) రష్యా చమురుపై విధించిన ఆంక్షలు భారతీయ షిప్పింగ్ కంపెనీలపైనా, భారతీయ నౌకా కెప్టెన్లపైనా ప్రభావం చూపుతున్నాయి. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)కి చెందిన ఇంటర్‌షిప్పింగ్ సర్వీసెస్ హబ్ అనే షిప్పింగ్ కంపెనీకి చెందిన భారతీయ విభాగం ఈ ఆంక్షల వల్ల ప్రభావితమైంది. అంతేకాకుండా, క్రూడ్ ఆయిల్ ట్యాంకర్ కెప్టెన్ అభినవ్ కమల్‌పై కూడా ఈ ఆంక్షలు దెబ్బ పడింది. రష్యా క్రూడ్ ఆయిల్ లేదా పెట్రోలియం ఉత్పత్తులను రవాణా చేసే నౌకలకు కెప్టెన్ అభినవ్ కమల్ మెటీరియల్, సాంకేతిక మరియు ఆర్థిక సహాయం అందించారని ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి సంబంధించి ఈయూ ఆంక్షలు ఎదుర్కొన్న ఏకైక భారతీయ పౌరుడు ఆయనే. ఇక, ఇంటర్‌షిప్పింగ్ సర్వీసెస్ హబ్ సంస్థ రష్యన్ వ్యాపార కార్యకలాపాల్లో పాల్గొన్న నౌకలకు ఆశ్రయం కల్పించిందని ఆరోపణలు ఎదుర్కొంటోంది. యూరోపియన్ యూనియనేతర సంస్థలు ఇప్పటికీ ఇంటర్‌షిప్పింగ్ సర్వీసెస్ హబ్‌తో వ్యాపారం చేయగలిగినప్పటికీ, ప్రపంచ సముద్ర రంగం మరియు యూరోపియన్ యూనియన్‌ల మధ్య విస్తృత సంబంధాల కారణంగా కెప్టెన్ కమల్ గణనీయమైన సవాళ్లను ఎదుర్కొనే అవకాశం ఉంది. ఈ ఆంక్షల కారణంగా అతను ఈయూ అనుబంధ నౌకలకు సేవలను అందించడం లేదా స్వీకరించడం కుదరదు. ఈయూ ఆంక్షలు నయారా ఎనర్జీ లిమిటెడ్ అనే భారతీయ రిఫైనరీ కార్యకలాపాలపై కూడా ప్రభావం చూపడం ప్రారంభించాయి. ఈ రిఫైనరీలో రష్యన్ సంస్థ రోస్‌నెఫ్ట్ కి 49.13 శాతం వాటా ఉంది. షిప్పింగ్ ఆపరేటర్లు నయారా ఎనర్జీతో ఉత్పత్తుల ఎగుమతులు మరియు ముడి చమురు దిగుమతులకు సహకరించడానికి వెనుకాడటంతో, కొన్ని రవాణాలు రద్దయ్యాయి. అయితే, భారతదేశం ఇతర దేశాలు విధించిన ఏకపక్ష ఆంక్షలను ఇప్పటికీ తిరస్కరిస్తోంది



# అశోక్ గజపతిరాజు గారికి శుభాకాంక్షలు:

### - నారా లోకేశ్

### -గోవా గవర్నర్ గా అశోక్ గజపతిరాజు

### -హాజరైన ఏపీ మంత్రి నారా లోకేశ్

సీనియర్ రాజకీయవేత్త, కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు ఇవాళ గోవా గవర్నర్ గా పదవీ ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్, మానవ వనరుల శాఖ మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ కూడా హాజరయ్యారు. దీనిపై లోకేశ్ సోషల్ మీడియా ద్వారా స్పందించారు. “నేడు గోవా గవర్నర్ గా పూసపాటి అశోక్ గజపతిరాజు గారి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యాను. అశోక్ గజపతిరాజు గారిని ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపాను. ఈ కార్యక్రమానికి విచ్చేసిన గోవా సీఎం ప్రమోద్ సావంత్ గారిని కూడా మర్యాదపూర్వకంగా కలిశాను” అంటూ లోకేశ్ తన పోస్టులో పేర్కొన్నారు.

# నేర్చుకుంటూ, మార్చుకుంటూ వెళ్లే వాడే నాయకుడు - కవిత

తెలంగాణ ఉద్యమ సమయంలో మన యాసను అవహేళన చేసిన వ్యక్తికి నంది అవార్డు ఇవ్వడాన్ని నిరసించిన ఏకైక సంస్థ తెలంగాణ జాగృతి అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన ‘లీడర్’ శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో కొత్త నాయకత్వాన్ని పెంపొందించాలని తాము భావిస్తున్నట్లు ఆమె తెలిపారు. కాలానుగుణంగా తెలంగాణ జాగృతి తన పంథాను మార్చుకున్నట్లు ఆమె వెల్లడించారు.

మన సంప్రదాయాలు, కట్టుబాట్లపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని ఆమె పేర్కొన్నారు. ఎల్లప్పుడూ కొత్తగా ఆలోచిస్తేనే సంస్థలు మనుగడ సాగిస్తాయని, ఎవరూ కూడా నాయకత్వ లక్షణాలతో జన్మించరని ఆమె అన్నారు. నేర్చుకుంటూ, మారుతూ ముందుకు వెళ్లేవారే నాయకులు అవుతారని, పాత పద్ధతుల్లో కొనసాగేవారు నాయకులు కాలేరని ఆమె స్పష్టం చేశారు.

సామాజిక స్పృహ కలిగిన రాష్ట్రాలలో తెలంగాణ 11వ స్థానంలో ఉందని ఒక సర్వేలో తేలిందని కవిత గుర్తు చేశారు. తోటివారి గోప్యతకు, మర్యాదకు భంగం వాటిల్లకుండా విమర్శలు చేయడం నేర్చుకోవాలని ఆమె సూచించారు. ఇతరులను దూషిస్తున్నారంటే వారి వద్ద తగినంత సమాచారం లేదని అర్థమని ఆమె అన్నారు. మహాత్మా గాంధీ ఎప్పుడూ ఎంపీగానో, ఎమ్మెల్యేగానో లేరని, కానీ ఆయన ఇప్పటికీ మనకు గుర్తుంటారని ఆమె వ్యాఖ్యానించారు.

తెలంగాణ జాగృతి నుంచి గాంధీగిరికి కొత్త భాష్యం చెప్పాల్సిన అవసరం ఉందని కవిత అభిప్రాయపడ్డారు. సాంస్కృతిక నేపథ్యం లేని ఏ జాతి కూడా మనుగడ సాగించలేదని ఆమె అన్నారు. సాంస్కృతిక నేపథ్యం లేని జాతి, పునాది లేని భవనం లాంటిదని ఆమె పేర్కొన్నారు.

తెలంగాణ జాతికి గొప్ప నేపథ్యం ఉందని, దానిని పరిరక్షించేందుకే జాగృతి ఉందని ఆమె స్పష్టం చేశారు. తెలంగాణ ఏర్పడక ముందు రాష్ట్రం కోసం పనిచేశామని, ఇప్పుడు అభివృద్ధి కోసం జాగృతి కృషి చేస్తోందని ఆమె తెలిపారు. రాష్ట్రానికి అన్యాయం జరుగుతుంటే జాగృతి చూస్తూ ఊరుకోదని ఆమె హెచ్చరించారు



# ఉపాధ్యాయుల పదోన్నతులకు ప్రభుత్వం పచ్చజెండా

### -ఉపాధ్యాయులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త! -దస్త్రంపై సంతకం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

### -త్వరలో ఎస్జీటీలీ, స్కూల్ అసిస్టెంట్లకు పదోన్నతులు

ఉపాధ్యాయ లోకానికి తెలంగాణ ప్రభుత్వం శుభవార్త అందించింది. ఉపాధ్యాయుల పదోన్నతులకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంబంధిత ఫైలుపై సంతకం చేశారు. దీనితో ఎస్జీటీలు, స్కూల్ అసిస్టెంట్లకు త్వరలో పదోన్నతులు లభించనున్నాయి. రానున్న రెండు రోజుల్లో దీనికి సంబంధించిన షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉంది. తెలంగాణ రాష్ట్రంలో అర్హత కలిగిన పలువురు ఉపాధ్యాయులు పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్నారు. ఎన్నికల



సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పదోన్నతులు కల్పిస్తామని హామీ ఇచ్చింది. ఇప్పుడు ఆ హామీని నెరవేర్చే దిశగా అడుగులు వేస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 2,000 మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు లభించే అవకాశం ఉంది. స్కూల్ అసిస్టెంట్లు గెజిటెడ్ హెడ్‌మాస్టరుగా పదోన్నతి పొందనున్నారు. పదవీ విరమణల కారణంగా దాదాపు 750 గెజిటెడ్ హెచ్‌ఎం పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ పోస్టులను స్కూల్ అసిస్టెంట్లకు పదోన్నతులు కల్పించడం ద్వారా భర్తీ చేయనున్నారు. తద్వారా ఖాళీ అయ్యే స్కూల్ అసిస్టెంట్ల పోస్టులను ఎస్జీటీలతో భర్తీ చేస్తారు.

# ఏపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ఉభయ సభల సంయుక్త కమిటీల ఏర్పాటు...

### -పలు కమిటీలను ప్రకటించిన అయ్యన్న, మోషేను రాజు

### -2025-26కి గాను కమిటీలు -ప్రకటన విడుదల



ఆంధ్రప్రదేశ్ శాసనసభ, శాసనమండలి సంయుక్త కమిటీలను నేడు ప్రకటించారు. 2025-26 గానుఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కూడిన సంయుక్త కమిటీలను అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేను రాజు ప్రకటించారు. సదుపాయాల కమిటీ, వన్యప్రాణులు, పర్యావరణ పరిరక్షణ కమిటీ, అనసూచిత వర్ణముల సంక్షేమ కమిటీ, అనుసూచిత జాతుల సంక్షేమ కమిటీ, అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ కమిటీ, మహిళా శిశు సంక్షేమం, వికలాంగులు, మరియు వయోవృద్ధుల సంక్షేమ కమిటీ, అనుగత చట్ట నిర్మాణ కమిటీ, వెనుకబడిన వర్గాల సంక్షేమ కమిటీ, గ్రంథాలయ కమిటీలను ఏర్పాటు చేశారు.


**ఆయా కమిటీలకు ఛైర్మన్లు/ఛైర్ పర్సన్లు వీరే...**

1. సదుపాయాల కమిటీ– అయ్యన్నపాత్రుడు
2. వన్యప్రాణులు, పర్యావరణ పరిరక్షణ కమిటీ– అయ్యన్నపాత్రుడు
3. అనసూచిత వర్ణముల సంక్షేమ కమిటీ– కుమార్ రాజా వర్ల
4. అనుసూచిత జాతుల సంక్షేమ కమిటీ– మిరియాల శిరీషా దేవి
5. అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ కమిటీ– మహ్మద్ నజీర్ అహ్మద్
6. మహిళా శిశు సంక్షేమం, వికలాంగులు, మరియు వయోవృద్ధుల సంక్షేమ కమిటీ– గౌరు చరితారెడ్డి
7. అనుగత చట్ట నిర్మాణ కమిటీ– తోట త్రిమూర్తులు
8. వెనుకబడిన వర్గాల సంక్షేమ కమిటీ– బీదా రవిచంద్ర
9. గ్రంథాలయ కమిటీ– పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి

# గతంలోని విధివిధానాల ఆధారంగా చర్చలు ఉండాలి

## పాకిస్థాన్ ఉప ప్రధాని కీలక వ్యాఖ్యలు

భారత్‌తో కలిసి పనిచేయడానికి పాకిస్థాన్ సిద్ధంగా ఉందని, చర్చల విషయంలో న్యూఢిల్లీ తుది నిర్ణయం తీసుకోవాలని ఆ దేశ ఉప ప్రధాని, విదేశాంగ శాఖ మంత్రి ఇషాక్ దార్ పేర్కొన్నారు. చర్చల విషయంలో భారత్ అధికారిక స్పందన కోసం తాము ఎదురు చూస్తున్నామని ఆయన వెల్లడించారు. వాణిజ్యం, ఆర్థిక సహకారం, ఉగ్రవాదంపై పోరాటం వంటి ప్రతి అంశంలో భారత్‌తో కలిసి పనిచేయడానికి పాకిస్థాన్ సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. అయితే, చర్చలు అర్థవంతంగా ఉండాలని ఆయన వ్యాఖ్యానించారు. కశ్మీర్ అంశం, సరిహద్దు భద్రత, ఆర్థిక సంబంధాల్లో ఉన్న ఆందోళనలపై గతంలోని విధివిధానాల ఆధారంగానే చర్చలు జరగాలని ఆయన షరతులు విధించారు. పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సింధూర్ అనంతరం పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ గతంలో మాట్లాడుతూ, చర్చలకు సిద్ధమని తెలిపారు. అదే సమయంలో కశ్మీర్, ఉగ్రవాదం, వాణిజ్యం, జల వివాదం సహా అన్ని సమస్యలపై ఇరు దేశాలు చర్చించాలని ఆయన షరతు విధించారు



# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మంగళగిరి నియోజకవర్గ కార్యాలయంలో ప్రగడ కోటయ్య గారి 110వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.





అక్షర విజేత మంగళగిరి:
శనివారం ఉదయం మంగళగిరి బైపాస్ రోడ్డు నందు గల మంగళగిరి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రముఖ జాతీయ ఉద్యమ నాయకుడు, చేనేత పరిశ్రమ రక్షణ కోసం పోరాటం చేసిన యోధులు శ్రీ ప్రగడ కోటయ్య గారి 110 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసనమండలి సభ్యులు మురుగుడు హనుమంతరావు గారు,మంగళగిరి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ దొంతిరెడ్డి వేమారెడ్డి గారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు గారు మాట్లాడుతూ చేనేత ముద్దుబిడ్డ, గొప్ప వ్యక్తి అయినటువంటి ప్రగడ కోటయ్య గారి జయంతి వేడుకల్లో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని, ఆయన జీవితం మొత్తం చేనేత పరిశ్రమ కోసం, చేనేతల కోసం ఎంతో శ్రమించారు అన్నారు. ఇంచార్జ్ వేమారెడ్డి గారు మాట్లాడుతూ స్వర్గీయ ప్రగడ కోటయ్య గారు చేనేత రంగానికి నా జీవితాన్ని ధార పోశారు, అప్పట్లో ప్రభుత్వాలు కూడా చేనేతలకు, చేనేత రంగానికి ఎలా సహకరించాలో, ఎలా ఆదుకోవాలని సలహాలు ఇచ్చినంత మహా మేధావి ఆయన. దేశంలో వ్యవసాయ రంగం తరువాత అంత పెద్ద స్థాయిలో ఆధారపడి జీవనం సాగిస్తున్న రంగం చేనేత రంగం, చేనేత రంగం చేనేత శ్రామికులు ఇవాళ కొన్ని ఫలాలు అనుభవిస్తున్నారు అంటే అది ప్రగడ కోటయ్య గారి కృషి పోరాటం మాత్రమే.ఈకార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళగిరి పట్టణ గౌరవ అధ్యక్షులు మునగాల మల్లేశ్వరరావు, మంగళగిరి పట్టణ అధ్యక్షులు ఆకురాతి రాజేష్, గుంటూరు జిల్లా చేనేత విభాగ అధ్యక్షులు ఊట్ల పాల శ్రీనివాసరావు, రాష్ట్ర చేనేత విభాగ ప్రధాన కార్యదర్శి గంజి షణ్ముక్, మంగళగిరి నియోజకవర్గం అధ్యక్షులు సయ్యద్ గౌస్ మొహిద్దిన్, మంగళగిరి మండల ఉపాధ్యక్షులు షేక్ గౌస్, మంగళగిరి మండలం ప్రధాన కార్యదర్శి ఆర్దల చిన్నారి యాదవ్, మంగళగిరి నియోజకవర్గ ఇంటలెక్చువల్ విభాగా అధ్యక్షులు జంగా నాగిరెడ్డి, మంగళగిరి నియోజకవర్గ సోషల్ మీడియా విభాగ అధ్యక్షులు భీమిరెడ్డి శరన్ కుమార్ రెడ్డి మరియు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి అలుపెరగని కృషి చేస్తాం

## -బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి పాటుపడే ఏకైక పార్టీ సిపిఐ
## -సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య




అక్షర విజేత మంగళగిరి:
భారత కమ్యూనిస్టు పార్టీ మంగళగిరి నియోజకవర్గ 24వ మహాసభ శుక్రవారం ఘనంగా జరిగిందని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య తెలిపారు. ఈ మహాసభలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శిగా చిన్ని తిరుపతయ్య, నియోజకవర్గ సహాయ కార్యదర్శులుగా యార్లగడ్డ వెంకటేశ్వరరావు, కంచర్ల కాశయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు శనివారం మంగళగిరి పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో సిపిఐ పాత్ర ఎనలేనిదని ఆయన అన్నారు. మోడీ ప్రభుత్వం కార్పొరేట్ వ్యక్తులకు తొత్తుగా మారిందని ఆయన ఆరోపించారు. యువతకు ఉద్యోగ కల్పనలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని ఆయన విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేకంగా విధానాలపై పలు తీర్మాలను సమావేశంలో చర్చించడం జరిగిందని. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేంతవరకు పోరాటం చేస్తామని ఆయన తెలిపారు. మున్సిపల్ కార్మికుల సమస్యలు, చేనేత, రైతు రంగం ఎదుర్కొంటున్న సమస్యలపై పరిష్కరించే అంతవరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పై పోరాటం కొనసాగిస్తామని తిరుపతయ్య తెలిపారు. మున్సిపల్ కార్మికులకు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. శానిటరీ, ఇంజనీరింగ్, విభాగానికి చెందిన కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఆయన అన్నారు. అర్హులైన నిరుపేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, అదేవిధంగా ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని ఆయన అన్నారు. విద్యుత్ స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ప్రజలందరూ ఉద్యమించాలని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం అదానికి లాభం చేకూర్చేలా స్మార్ట్ మీటర్లను బిగించాలని రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెస్తుందని ఆయన మండిపడ్డారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై వేస్తున్న పనులకు వ్యతిరేకంగా సిపిఐ పోరాడుతుందని ఆయన అన్నారు. మహాసభలో మండలంలోని గ్రామాలలో, పట్టణాలలో సమస్యలను , మున్సిపల్ కార్మికులు, వ్యవసాయ, చేనేత రంగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పలు తీర్మానాలను చేశారు. ఈ మహాసభలో 43 మందిని నియోజకవర్గ కౌన్సిల్గా, నియోజకవర్గ కమిటీగా 11 మందిని ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వర్రావు,సిపిఐ పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, సిపిఐ సీనియర్ నాయకులు ముసునూరి సుహాస్, బత్తూరి మోహనరావు, చిన్ని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించే ప్రయత్నంలో భాగంగా,అధికారులు విస్తృతంగా తనిఖీలు...







అక్షర విజేత చిలకలూరిపేట నిషేధిత
ప్లాస్టిక్ నిరోధానికి సిఎం సి ఏర్పాటు చేసిన మున్సిపల్ సిబ్బంది శనివారం నాడు ఒకటవ డివిజన్ లో విస్తృత తనిఖీలు చేపట్టారు. చిలకలూరిపేట మున్సిపల్ కమిషనర్ పీ. శ్రీ హరిబాబు ఆదేశాల మేరకు ఒకటవ డివిజన్ శానిటరీ ఇనస్పెక్టర్ సి. హెచ్.రమణారావు ఆధ్వర్యంలో జరిగిన విస్తృత తనిఖీలు.ఈ తనిఖీల్లో నిషేధిత ప్లాస్టిక్ వస్తువులు (సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లు, బాక్సులు, గ్లాసులు మొదలైనవి)స్వాధీనం పరుచుకున్నారు.ప్రధాన వాణిజ్య ప్రాంతాలు,మార్కెట్లు, రెస్టారెంట్లు మరియు దుకాణాలపై ప్రత్యేక బృందాలు దాడులు చేశాయి.ప్లాస్టిక్ కవర్లు, డిస్పోజబుల్ ప్లేట్లు, కప్పులు వంటి నిషేధిత ప్లాస్టిక్ ఉత్పత్తుల వాడకంపై అధికారులు నిశితంగా పరిశీలించారు.ఈ తనిఖీలలో,అనేక దుకాణాలు మరియు వ్యాపార సంస్థలు నిషేధిత ప్లాస్టిక్‌ను ఉపయోగిస్తున్నట్లు గుర్తించారు.వీటిలో కొన్నింటికి భారీ జరిమానాలు విధించగా, మరికొన్నింటికి హెచ్చరికలు జారీ చేశారు. ముఖ్యంగా చిన్నపాటి కిరాణా దుకాణాలు, పండ్ల విక్రయదారులు మరియు వీధి వ్యాపారులు ఇంకా ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా మానుకోలేదని అధికారులు గుర్తించారు.

**పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్ నిరోధం చాలా ముఖ్యం.**

పట్టణంలో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిర్మూలించే వరకు మా తనిఖీలు కొనసాగుతాయి.ప్రజలు మరియు వ్యాపారులు ప్లాస్టిక్‌కు బదులుగా పునర్వినియోగపరచదగిన వస్తువులను ఉపయోగించాలని మేము కోరుతున్నాము" అని పట్టణ పురపాలక సంస్థ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు.గత కొద్ది నెలలుగా ప్లాస్టిక్ నిరోధక చట్టాలను కఠినతరం చేసినప్పటికీ,పట్టణంలో ప్లాస్టిక్ వాడకం ఇంకా పెద్ద సమస్యగానే ఉంది.ఈ విస్తృత తనిఖీల ద్వారా ప్లాస్టిక్ వాడకాన్ని గణనీయంగా తగ్గించవచ్చని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి తనిఖీలు కొనసాగుతాయని మరియు నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని శానటరి ఇనస్పెక్టర్ సి. హెచ్. రమణరావు స్పష్టం చేశారు.



# సుబ్బారావుపార్థివదేహానికి నివాళులర్పించిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ , సోమేపల్లి వెంకటసుబ్బయ్య





అక్షర విజేత లింగారావుపాలెం
యడ్లపాడు మండలం లింగారావుపాలెం గ్రామ సీనియర్ నాయకులు ఆలోకం శ్రీనివాసరావు తండ్రి సుబ్బారావు స్వర్గస్తులైనారు. ఈ విషయం తెలుసుకుని వారి స్వగృహం వద్ద ఉన్న వారి పార్థివదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ సోమేపల్లి వెంకటసుబ్బయ్య ఈ కార్యక్రమంలో వారి వెంట ఆలోకం లక్ష్మీనారాయణ , మండెపూడి శ్రీనివాసరావు మాకినేని కృష్ణమూర్తికోయ సీతారామయ్య , కొల్లా పేరయ్య , మాకినేని అప్పారావు, కట్ట శ్రీహరి రావు తదితరులున్నారు.

# వసుధ సిల్క్స్ షోరూం ను ప్రారంభించిన మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు



అక్షర విజేత చిలకలూరిపేట
చిలకలూరిపేట పట్టణంలోని, గబ్బిటి వారి వీధి నందు, నూతనంగా ఏర్పాటుచేసిన వసుధ సిల్క్స్ షోరూం ను ప్రారంభించిన మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ రఫ్ఫాని , మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరీముల్లా , వైస్ చైర్మన్ పిల్లి కోటి , పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, వార్డ్ కౌన్సిలర్ ప్రమీల తదితరులు పాల్గొన్నారు...

# మార్కెట్ యార్డ్ చైర్మన్, వైస్ చైర్మన్‌ని, మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించిన 11వ వార్డు నాయకులు







అక్షర విజేత చిలకలూరిపేట
నూతనంగా మార్కెట్ యార్డ్ చైర్మన్, వైస్ చైర్మన్గా ఎన్నికైన షేక్ టీడీపీ కరీముల్లా ని, పిల్లి కోటి ని మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించి 11వ వార్డు నాయకులు షేక్ ఘన్ షైదా , మహమ్మద్ అలీ , ఈ కార్యక్రమంలో పట్టణ సెక్రటరీ మద్దుమల రవి టీడీపీ నాయకులు మురకొండ మల్లిబాబు, మరియు తదితరులున్నారు.

# నాపై దుష్ప్రచారం చేస్తున్నారు

## -ఎంఈఓ హనుమ ఆవేదన

అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: మండలంలోని కొందరు ఉపాధ్యాయులు ఒక ఉపాధ్యాయ సంఘం నాయకుడు తనపై దుష్ప్రచారం చేస్తున్నారని తాడేపల్లిగూడెం మండల విద్యాశాఖ అధికారి హనుమ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల పట్ల అనుచితంగా ప్రవర్తిస్తున్న ఎంఈఓ ను సస్పెండ్ చేయాలంటూ ఎస్టీ నాయకులు చేసిన డిమాండ్ పై ఆయనను విలేకరులు వివరణ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా పనిచేస్తుందని దీనివల్ల కొంతమందికి ఇబ్బంది కలిగి ఉండవచ్చని అన్నారు. ఆ కారణంగా తనపై లేనిపోని ఆరోపణలు చేస్తూ దుష్ప్రచారం చేయడం తగదని ఆయన హితవు పలికారు. అయితే 15వ తేదీ రాత్రి తాను ఒక ఉపాధ్యాయులతో మాట్లాడిన మాటలు తప్పు అని భావిస్తే తాను విచారం వ్యక్తం చేస్తున్న అన్నారు. తాను ఎవరిని ఉద్దేశిపూర్వకంగా దూషించలేదని స్పష్టం చేశారు. ఒకవేళ ఎవరికైనా తన వలన ఇబ్బంది కలిగిన తన మాటలు బాధించిన అన్యధా భావించవద్దని ఆయన కోరారు. ప్రభుత్వ ఆశయాలతో అనుగుణంగా ఉత్తమ విద్యా బోధనతో భావి భారత పౌరులను తీర్చిదిద్దాలనేదే తమ లక్ష్యం అన్నారు.



# వైసిపి విమర్శలపై ప్రజలే స్పందించాలి

## -ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎమ్మెల్యే బొలిశెట్టి





అక్షర విజేత, పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సూపర్ 6 పథకాలను అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకు వెళ్తున్న కూటమిపై వైఎస్ఆర్సిపి నాయకులు చేస్తున్న విమర్శలను ప్రజలే తిప్పి కొట్టాలని తాడేపల్లిగూడెం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా తాడేపల్లిగూడెం మండలం పుల్లాయగూడెంలో శనివారం ఏర్పాటు చేసిన సభలో ఆయన పాల్గొన్నారు. అధికారంలో ఉన్న సమయంలో వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు ప్రయత్నించకుండా పరదాల మాటున కాలం గడిపారన్నారు. కానీ కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజల కోసం నిత్యం తపిస్తూ అభివృద్ధి సంక్షేమం రెండు సమపాళ్లలో ముందుకు తీసుకెళుతున్నారన్నారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు భూములు ఆన్లైన్ కావడంలేదని, గత ప్రభుత్వం ఇచ్చిన కాలనీలో కనీస వసతులు లేవని, గ్రామంలో రోడ్లు నిర్మించాలని, గ్రామానికి ఆర్టీసీ బస్సు రావడం లేదని ఎమ్మెల్యేకు వివరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారులు గ్రామ సమగ్ర అభివృద్ధికి చేపట్టాల్సిన పనులను ఒక ప్రణాళిక వేసి తనకు అందజేయాలన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కరించే దశగా అధికారులు వ్యవహరించకపోతే సహించేది లేదని పనిచేయని అధికారులు వేరే చోటికి బదిలీ పై వెళ్ళిపోవచ్చు అని సూచించారు. అనంతరం గ్రామంలో రూ 5 లక్షలతో నిర్మించిన చెరువు కు రేవు తో పాటు స్నానాలు చేసేందుకు షవర్, ప్రజలకు వాటర్ ట్యాంకు నీళ్ల అందించే బోరు లను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు అడపా ప్రసాద్ అధ్యక్షత వహించగా జడ్పిటిసి ముత్యాల ఆంజనేయులు, సర్పంచ్ చీకట్ల పుష్ప లక్ష్మీ కుమారి మల్లేశ్వరరావు, ఎంపీడీవో ఎం విశ్వనాథ్, జనసేన నాయకులు పాలూరి వెంకటేశ్వరరావు, కొండపల్లి కోటేశ్వరరావు, బత్రెడ్డి వాసు, ఆకుల శ్రీను, బొద్దన బసవరాజు, టిడిపి నాయకులు మైలవరపు సుబ్బారాయుడు, ఆలపాటి రాంబాబు, మేక నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కార్గిల్ విజయ్ దివస్




అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: వీర జవాన్ల త్యాగాలను స్మరించుకుంటూ 26వ కార్గిల్ విజయ్ దివస్ ను శనివారం ఘనంగా నిర్వహించారు. తాడేపల్లిగూడెం నియోజవర్గం పెంటపాడు మండలం అలంపురం టి.బి.ఆర్ సైనిక్ స్కూల్లో విద్యార్థుల్లో దేశభక్తి భావన నింపే కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. టిబిఆర్ సంస్థల చైర్మన్ తనబుద్ధి భోగేశ్వరరావు ముఖ్యఅతిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు మనం నివాళులర్పించే పుణ్య దినం ఈరోజు అన్నారు. సైనికులు త్యాగాలు మన దేశ గౌరవానికి నిలువెత్తు నిదర్శనం అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు సిబ్బందితో కలిసి గ్రామంలో దేశభక్తి ర్యాలీని నిర్వహించారు. చేతిలో త్రివర్ణ పథకాలతో చేపట్టిన ర్యాలీ స్థానికులను విశేషంగా ఆకట్టుకుంది. సీఈఓ రవికిరణ్ మాట్లాడుతూ దేశాన్ని రక్షించిన జవాన్లకు నివాళు లర్పించేందుకు ఈ కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కరెస్పాండెంట్ పద్మావతి, ప్రిన్సిపల్ కళ్యాణి, ఏవో నాగరాజు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# నరసరావుపేట శాసన సభ్యులు అరవింద్ బాబుచే ఆర్ ఓ ప్లాంట్ మరియు రూమ్ ప్రప్రారంభం

## -సుమారు 2,00,000 లక్షలతో దాతల సహకారంతో శ్రీ లాల్ బహుదూర్ మునిసిపల్ హై స్కూల్ అభివృద్ధి









అక్షర విజేత నరసరావుపేట

నరసరావుపేట శాసన సభ్యులు అరవింద్ బాబుచే ఆర్ ఓ ప్లాంట్ మరియు రూమ్ ప్రారంభం ఈ రోజు లాల్ బహుదూర్ మునిసిపల్ హై స్కూల్ లో దాతల సహకారం తో ఏర్పాటు చేసిన ఆర్. ఓ ప్లాంట్ రూమ్ మరియు 4 ఇయర్స్ నుండీ నిరుపయోగంగా ఉన్న ఆర్ . ఓ ప్లాంట్ ని రిపేర్ చేసి విద్యార్థులు కు అందుబాటులో కి తెచ్చారు

అలాగే నిలిచిపోయిన క్లాస్ రూమ్స్ పనులను దాతల సహకారంతో అందుబాటులో కి తెస్తామని మరియు క్రీడల అభివృద్ధి కొరకు వాసిరెడ్డి రవి, ఎమ్మెల్యే వాలీబాల్, త్రో బాల్స్ ఫుట్బాల్స్ స్కిప్పింగ్ రోప్స్ క్యారం బోర్డ్స్ చేస్ యోగ మాట్స్ ను ఇచ్చారు త్వరలో ఇండోర్ గేమ్స్ కు జూడో మాట్స్ 50,000పెట్టి ఇస్తామన్నారు

దాతలు ఆర్ .ఓ ప్లాంట్ రూమ్స్ మరియు రిపేర్లు కి

డాక్టర్స్

శాఖామూరి బాజి బాబు

బండ్ల రామ్ చంద్ 60,000 వేలు

ఈ కార్యక్రమంలో 9వవార్డు నాయకులు హర్షద్, పీర్ సాహెబ్ , అల్లంశెట్టి మోహనరావు ,సైదావాలి, రెహమాన్ షరీఫ్, పోకా రత్తయ్య,సాంబశివరావు టౌన్ ప్రెసిడెంట్ గట్టుపల్లి సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ కుంచాల బాజి, గూడూరు శేఖర్ మరియు ఉపాధ్యాయులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు అని పీడీ సురేషకుమార్, హెడ్ మాస్టర్ ఓ సాంబయ్య తెలిపారు

# సచివాలయ ఉద్యోగులకు సన్మానం..



అక్షర విజేత మాడుగుల

మండలం లొ సాగరం గ్రామసచివాలయంలో పని చేసి వివిధ చోట్లకు బదిలీ అయిన 5 గురు ఉద్యోగులకు వీడ్కోలు పలుకుతు మరియు. వేర్వేరు సచివాలయల నుండి ఇక్కడికి బదిలీపై వచ్చిన 6 సచివాలయ ఉద్యోగులను. ఘన స్వాగతం పలుకుతు శనివారం సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కోట్ని జయమ్మ సన్యాసి నాయుడు. ఉప సర్పంచ్ దొడ్డి లక్ష్మి నారాయణరావు. పంచాయతీ కార్యదర్శి షేక్ హుస్సేన్. ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎంపీపీ రాజారాం ముఖ్య అతిధిగా పాల్గొని సచివాలయ ఉద్యోగుల సేవలను ప్రసంశించారు. ఎంపీటీసీశ్రీనాధు సూర్యకాంతం.వి ఆర్వో ఎర్రయ్య.వార్డు మెంబర్ జనసేన పార్టీ మండల కార్యదర్శి పాము నాగరాజు. టీడీపీ నాయకుడు మువ్వల సన్యాసినాయుడు. వైసీపీ నాయకులు మువ్వల రమణ బాబు. గొర్లి అప్పారావు. తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వైసీపీ కార్యదర్శి చిక్కాలను అభినందించిన వైసిపి శ్రేణులు



అక్షర విజేత నక్కపల్లి, పాయకరావుపేట :

వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర కార్యదర్శిగా తాజాగా నియమితులైన జిల్లా వ్యవసాయ సలహా మండలి మాజీ చైర్మన్,మండల పార్టీ అధ్యక్షులు చిక్కాల రామరావుకు మండలంలోని ఆ పార్టీకి చెందిన సర్పంచ్ లు, ఎంపీటీసీలు సహా అభిమానులు పలువురు ఆయనకు పుష్పగుచ్చాలతో అభినందనలు తెలియజేశారు. మండలంలోని పెంటకోటలో ఆయన స్వగృహం వద్ద శనివారం జరిగిన ఒక కార్యక్రమంలో అభిమాన నేత చిక్కాల రామారావుకు మండలంలోని మాసాహెబ్ పేట సర్పంచ్ గెడ్డమురి నీలవేణి శ్రీనివాసరావు, ఎంపీటీసీ కొంతం నరేష్ సహా పలువురు నేతలు పుష్పగుచ్చాలు అందజేసి శాలువాతో సత్కరించారు. ఇంకా ఆయనకు అభినందనలు తెలియజేసిన వారిలో వైసిపి నాయకులు

కొంతం స్వామి,

గంట నాగేశ్వరరావు,

కంకిపాటి జోగారావు,

కొంతం దొరబాబు,

చెక్కల నాగ చక్రరావు,

గంటా శ్రీను,

కంకిపాటి దొరబాబు,

గంటా అర్జున్ రావు సహా కార్యకర్తలు, అభిమానులు పలువురు పాల్గొన్నారు



# బంగారు కుటుంబాల కోసం మార్గదర్శిలను గుర్తించండి

అక్షర విజేత విశాఖ బ్యూరో::

ప్రతి గ్రామ, వార్డు, సచివాలయ పరిధిలో పది మంది మార్గదర్శకులను గుర్తించాలని జిల్లా కలక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ సూచించారు,శనివారం ఆయన జిల్లాలోని అన్ని నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఒలు, జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్ష చేశారు,ఈ సమావేశంలో కలక్టర్ మాట్లాడుతూ పేదల కుటుంబాలు బాగుపడే విధంగా సరియైన మార్గదర్శిలను గుర్తించాలని, బంగారు కుటుంబాల కోసం కొంత సమయం కేటాయించగలిగి ఆర్థికంగా గాని, విద్యాపరంగా గాని, ఆరోగ్యపరంగా గాని ఆదుకోగలిగిన వారిని గుర్తించాలని అన్నారు,గుర్తించిన మార్గదర్శిలను బంగారు కుటుంబాలలో మేపింగ్ చేయాలన్నారు,మేపింగ్ అయిన తర్వాత మార్గదర్శులను బంగారు కుటుంబాలకు పరిచయం చేయాలన్నారు,సోమావారం నాటికి మార్గదర్శులను గుర్తించి, మంగళవారం నుండి గ్రామ సభలు నిర్వహించాలన్నారు,ఆగుస్ట్ 15 నాటికి బంగారు కుటుంబాలకు మార్గదర్శులను అనుసందానం చేయడం పూర్తి కావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ అంశంపై ఆగస్ట్ 5వ తేదీన దీనిపై సమీక్ష చేస్తారని, అందువలన అధికార యంత్రాంగం దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు,పెద్ద పరిశ్రమలు, మల్టి స్పెషాలిటీ ఆసుపత్రులు, ఫుడ్ ప్రోసెసింగ్ యూనిట్ ఎక్కువమంది బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలన్నారు,ప్రైవేటు, ప్రభుత్వ ఉన్నత స్థాయి ఉద్యోగులు, డాక్టర్స్ కూడా మార్గదర్శులుగా ముందుకు వచ్చి పేదలను దత్తత తీసుకోవాలని కలక్టర్ కోరారు.



# ఇంటర్ మిగులు సీట్లు కొరకు దరఖాస్తులు ఆహ్వానం.



అక్షర విజేత కోటనందూరు.

కాకినాడ జిల్లా , తుని నియోజకవర్గం తుని మండలం కొత్తూరు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల జూనియర్ కాలేజీలో 2025-26 సంవత్సరంలో ఇంటర్మీడియట్ జూనియర్ మరియు సీనియర్ మిగిలిన సీట్లు కొరకు దరఖాస్తులు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ ఎం రాజు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వివరాలు తెలియజేస్తూ జూనియర్ ఇంటర్ బైపీసీ లో ఎస్టి-3, బీసీ-2, ఎస్సీ-5 ఖాళీలు ఉన్నాయని, సీనియర్ ఇంటర్ ఎంపీసీలో ఎస్సీ-2, బీసీ-2, ఎస్టీ-2, మరియు బైపిసి లో ఎస్సీ- 27, బిసి-2, ఎస్టీ-5,బీసీ సీ -4, ఓసి -1, ఖాళీలు ఉన్నాయని ఆసక్తిగల అభ్యర్థులు నేరుగా కళాశాల ప్రిన్సిపాల్ ని 28-7-25 తేదీన పనివేళలో సంప్రదించాలని తెలియజేశారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## -రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు



అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో (ఉంగుటూరు): వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసి రైతాంగాన్ని బలోపేతం చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు పేర్కొన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఉంగుటూరు నియోజకవర్గం గణపవరం కెవిపి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శనివారం ఆయన పాల్గొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా లేనప్పటికీ ఎన్నో అడ్డంకులను అధికమిస్తూ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల్ని కొనసాగిస్తున్నామన్నారు. ఈ ఏడాది వ్యవసాయ సంఘాల ద్వారా రైతులకు రుణాలు ఇస్తామన్నారు. పార్టీకి కార్యకర్తల బలమని ఆయన అన్నారు. రైతులు ఆర్థికంగా బలోపేతం కావడానికి అంతర పంటలను కూడా సాగు చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, మాజీ ఎంపీ తోట సీతామాలక్ష్మి, గణపవరం ప్రాథమిక వ్యవసాయ సంఘం అధ్యక్షులు కోసం పూడి సురేంద్ర పాల్గొన్నారు. కొత్తగా నియమితులైన సహకార సంఘం అధ్యక్షులను మంత్రి అభినందించారు.

# గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వ ధ్యేయం

## -: మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

అక్షర విజేత అరకులోయ.
పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం నియోజక వర్గం గరుగుబిల్లి మండలం కొంకిడివరం పంచాయతీ గ్రామంలో కురుపాం నియోజక వర్గ శాసన సభ్యులు ప్రభుత్వ విప్ తోయిక జగదీశ్వరీ ఆధ్వర్యం లో జరిగిన సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ స్థానిక శాసనసభ్యులు శ్రీమతి తోయక జగదీశ్వరి,రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఒక సంవత్సరం పాలనపై ప్రజల అభిప్రాయాలు తెలుసుకొని సమస్యలు స్వీకరించి కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కారం చేసిన ఎమ్మెల్యే జగదీశ్వరి ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉందని కొంకిడివరం గ్రామంలో మహిళలు పెద్దలు ఘన స్వాగతం పలికారు ఊరికి రహదారి సౌకర్యం



కల్పించమని పేర్కొన్నారు. రహదారి సౌకర్యం కల్పిస్తానని హామీ ఇచ్చారు గ్రామంలో మహిళలు చిన్నపిల్లలతో గ్రామమంతా ఎమ్మెల్యే మార్క్ చూపించారు, కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చాక సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలను రెండు కళ్ళుగా చేసుకొని మన ముఖ్యమంత్రి చంద్రబాబు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్థానిక శాసన సభ్యురాలు శ్రీమతి జగదీశ్వరి కురుపాం నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం స్థానిక మండల పార్టీ అధ్యక్షులు అక్కిన మధుసూదనరావు,



స్థానిక సర్పంచ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ట్రైకర్ బోర్డ్ డైరెక్టర్ లావణ్య, ఎఎంసి వైస్ చైర్మన్ గౌరీ శంకర్, నాయకులు తవిటి నాయుడు, పురుషోత్తం నాయుడు, ముదిలిబాబు విజయవాంకుశం, అంబటి రాంబాబు, సింహాచలం, డొంకాడ రామకృష్ణ, పి వెంకట్ నాయుడు, జి సుదర్శన్ రావు, డి వెంకట్ నాయుడు, రంజిత్ కుమార్, భుజంగరావు, కొండయ్య, శ్రీకర్, జగదీష్, శంకర్రావు, బూత్ ఇంచార్జ్ కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# నేడు నక్కపల్లి హోమ్ మంత్రి క్యాంప్ కార్యాలయంలో పిఏసిఎస్ చైర్పర్సన్ ల ప్రమాణస్వీకారోత్సవం

## మండల టిడిపి అధ్యక్షులు చించలపు ప్రదీప్

## మండల కూటమి పార్టీల క్యాడర్ విధిగా హాజరు కావాలని విజ్ఞప్తి

అక్షర విజేత నక్కపల్లి, పాయకరావుపేట :
మండల కేంద్రం నక్కపల్లిలో గల
రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఉదయం మండలంలో నూతనంగా నియమితులైన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పిఎసిఎస్) చైర్పర్సన్ ల ప్రమాణస్వీకారం ఉత్సవం నిర్వహించనున్నట్లు మండల టిడిపి అధ్యక్షులు చించలపు ప్రదీప్ (పద్దు), టిడిపి పట్టణ శాఖ అధ్యక్షులు యాళ్ళ వరహాల బాబు లు ఒక ప్రకటనలో తెలియజేశారు. హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన పిఎసిఎస్ చైర్పర్సన్ల ప్రమాణ స్వీకారోత్సవానికిమండల వ్యాప్తంగా టిడిపి శ్రేణులు విధిగా హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.హోం శాఖ మంత్రి అనిత సారధ్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించతలపెట్టిన పిఎసిఎస్ చైర్పర్సన్ల ప్రమాణోత్సవ కార్యక్రమానికి మండలంలో గల టిడిపి నాయకులు,కార్యకర్తలు, సర్పంచ్ లు, ఏంపిటీసి లు, గ్రామశాఖ అధ్యక్షులు,బూత్ ఇంచార్జ్ లు సహా జనసేన,బిజెపి నాయకులు,కార్యకర్తలు విధిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల టిడిపి అధ్యక్షులు చించలపు ప్రదీప్ (పద్దు), టిడిపి పట్టణ శాఖ అధ్యక్షులు యాళ్ళ వరహాల బాబు లు విజ్ఞప్తి చేశారు.



# టి ఆర్ ఆర్ డిగ్రీ కళాశాలలో మడ అడవుల సంరక్షణ దినోత్సవం

కందుకూరు, :
స్థానిక టిఆర్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల(స్వయంప్రతిపత్తి) లో వృక్ష శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మడ అడవుల పరిరక్షణ దినోత్సవం ఘనంగా జరిగింది. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రవికుమార్ కార్యక్రమంలో ప్రసంగిస్తూ మడ అడవుల సంరక్షణపై యునెస్కో వారి చొరవతో ప్రపంచ దేశాలు అనేక సంరక్షణ కార్యక్రమాలు చేపడుతున్నాయని, పౌరులుగా మనము కూడా ఇటువంటి కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొని విద్యార్థులకు సూచించారు. వృక్ష శాస్త్ర విభాగాధిపతి, డాక్టర్ ఎన్ తిరుపతి స్వామి మాట్లాడుతూ ప్రకృతి విపత్తులైన సునామి, తుఫానులు మరియు వేగమైన గాలుల తీవ్రతను అడ్డుకొనుటలో తీర ప్రాంతాలలో మడ అడవులు కీలక పాత్ర పోషిస్తాయని, పర్యావరణ పరిరక్షణలో కీలక భూమిక వహిస్తాయని, సుస్థిరాభివృద్ధిలో కీలకం కాబట్టి ప్రభుత్వాలు మరియు పౌరులు మన అడవుల సంరక్షణలో పాలుపంచుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన ప్రాంతీయ రవాణా అధికారి శ్రీమతి ఎన్ నాగలక్ష్మి గారు బోటనీ విభాగం విద్యార్థులు మడ అడవుల వృక్ష రకాలను గాజు గ్లాసులలో పరిరక్షించిన విధానాన్ని పరిశీలించి, విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐక్యుఏసి కో- ఆర్డినేటర్ డాక్టర్ పి.రాజగోపాల్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కోటపాటి నరేష్ రాజా, లైబ్రేరియన్ గడ్డం బ్రహ్మయ్య, జంతు శాస్త్ర విభాగాధిపతి, డాక్టర్.ఇట్టా అనూష, వృక్ష శాస్త్ర అధ్యాపకులు బాలు నాయక్, విద్యార్థులు చురుగ్గా పాల్గొన్నారు.

# కందుకూరులో కార్గిల్ విజయ్ దివాస్



కందుకూరు,
మేరా యువ భరత్ నెల్లూరు మరియు శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో కందుకూరులోని వివేక జూనియర్ కళాశాలలో కార్గిల్ విజయ్ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా యువజన అధికారి ఏ మహేంద్ర రెడ్డి ,కళాశాల డైరెక్టర్స్ జి. బాల భాస్కరరావు బి.నరేంద్రబాబు, ఐఐటీ క్యాంపస్ ఇంచార్జి షాహుల్ హమీద్ ,శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సేవారత్న రవ్వా శ్రీనివాసులు, సభ్యులు సి.హెచ్.వెంకట నాగ సాయి పూర్ణ తేజ హాజరయ్యారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏ. మహేంద్ర రెడ్డి మాట్లాడుతూ 1999లో పాకిస్తాన్తో జరిగిన కార్గిల్ యుద్ధ విజయం గురించి తెలియజేశారు. ప్రతి ఒక్కరూ దేశభక్తిని కలిగి ఉండాలని, భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలని దేశ చరిత్రను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని, యువత ప్రతి ఒక్కరూ ఒక సైనికుడి లాగా పనిచేయాలని ప్రతి ఒక్కరూ దేశ అభివృద్ధికి తోడ్పడాలని తెలియజేశారు.మరియు ఈ కార్యక్రమం గురించి బాల భాస్కర రావు, నరేంద్రబాబు, రవ్వా శ్రీనివాసులు మాట్లాడారు.అనంతరం కార్గిల్ విజయ్ దినోత్సవం గురించి విద్యార్థులకు వ్యాసరచన పోటీలు,వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు ప్రముఖుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

# అనుమతి లేకుండా నారుమడులు

## -సాగు చేస్తే కఠిన చర్యలు ఏ ఎస్ కిరణ్



కందుకూరు, : పొగాకు నారు మడులను సాగు చేయడానికి సిద్ధ మవుతున్న రైతులు వారి పరిధి లోని పొగాకు బోర్డులో రిజిస్ట్రేషన్ చేయించుకుని రసీదును పొందాలని 26వ పొగాకు బోర్డువేలంకేంద్రం నిర్వహణ అధికారి కిరణ్ సూచించారు. పొగ నారు పెంచేవారికి ఎన్ ఐ ఆర్ సి ఏ (సి టి ఆర్ ఐ) సంస్థ పొగ విత్తనాలను సరఫరా చేస్తుందని తెలిపారు. పొగాకు పంట నియంత్రణలో భాగంగా నర్సరీ దశ నుంచే నిబంధనలు కఠినతరం చేస్తున్నామని తెలిపారు. వాణిజ్య పరంగా పొగ నారుమడులు పెంచేవారు రెండు హెక్టార్ల విస్తీర్ణం వరకూ రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చన్నారు. పొగాకు నారుమడులను ప్రత్యేక అధికారుల బృందం తనిఖీ చేస్తుందని, ఆ సమయంలో పొగ నారుమడులు పెంచేవారు పొగాకు బోర్డు వారు ఇచ్చిన నారు మడి రిజిస్ట్రేషన్ రసీదు చూపించాలని చెప్పారు. పొగాకు సాగు చేసే రైతులు విధిగా రిజిస్ట్రేషన్ ఉన్న నర్సరీల నుంచి నారు కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. పొగాకు నాట్ల సమయంలో పొగాకు బోర్డు అందిస్తున్న ఫారం-2 తో పాటు నారు అమ్మిన నర్సరీ యజమాని ఇచ్చిన రసీదును జత చేసి, పొగాకు బోర్డు అధికారులకు అందజేయాలన్నారు. పొగాకు బోర్డు రిజిస్ట్రేషన్ లేకుండా నర్సరీలు వేసే వారిపై చర్యలను తీసుకుంటామనిచెప్పారు. నర్సరీలను రిజిస్ట్రేషన్ చేయించుకున్న రైతుల జాబితాను బోర్డు వద్ద నర్సరీల వద్ద ప్రదర్శిస్తామన్నారు. రిజిస్ట్రేషన్ లేని నర్సరీల నుంచి పొగ నారు కొనుగోలు చేసి, పొగాకు సాగు చేస్తే బారన్ రిజిస్ట్రేషన్ నిలుపుదల చేస్తామని చెప్పారు.

# బి.ఆర్. ఆక్స్ ఫర్డ్ స్కూల్‌లో "రెడ్ డే" కార్యక్రమం

కందుకూరు,
కందుకూరు పట్టణంలోని స్థానిక పామూరు రోడ్ లోని బి.ఆర్ ఆక్స్ఫర్డ్ ఒలంపియాడ్ స్కూల్ లో శనివారం రెడ్ డే ప్రోగ్రాం ఘనంగా నిర్వహించారు. బాల బాలికలకు రంగుల యొక్క ప్రాధాన్యతను తెలియజేయడం కోసం ఎరుపుతో తయారు చేయబడిన వివిధ వస్తువులను ఆకర్షనీయంగా తయారుచేసి చూపించడం జరిగింది. విద్యార్థులు వివిధ రకాల ఎరుపు రంగు వస్తువులను తయారు చేసుకొని వచ్చి ప్రదర్శించారు.



ఈ సందర్భంగా బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు మాట్లాడుతూ.. ఎరుపు చరిత్ర పూర్వ కళలలో ఉపయోగించిన మొదటి రంగులలో ఒకటని ఎరుపు విజయానికి త్యాగానికి గుర్తని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు బి. నరేంద్రబాబు, పాఠశాల డీన్, ప్రిన్సిపాల్స్ , తదితర ఉపాధ్యాయ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.



# జిల్లా ఎస్.పి నుండి ప్రశంస పత్రం అందుకున్న ఎస్.ఐ సి.హెచ్ వెంకట్...





అక్షర విజేత మంగళగిరి:
మంగళగిరి రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ (%బా×%) సి హెచ్ వెంకట్ ఈ రోజు గుంటూరు జిల్లా పోలీస్ క్రైం మీటింగ్ లో ఎస్పీ గారి నుండి ప్రశంస పత్రం అందుకున్నారు 2024 జూలై లో ఛార్జ్ తీసుకున్న వెంకట్.. ఉత్తమ నైపుణ్యం, వృత్తి పట్ల అంకిత భావంతో పనితీరు కనబరిచారు మంగళగిరి మండలంలో లోక్అదాలత్ లో అత్యధికంగా 154 కేసులు రాజీ చేయించడమే కాక, గంజాయి బ్యాచ్ లను అరెస్ట్ చేసి, రూరల్ ప్రాంతాల్లో నేరాల రేటు గణనీయంగా తగ్గించడంలో ముఖ్యపాత్ర పోషించారు ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించడంలో మంగళగిరి పోలీసులు చేస్తున్న కార్యాచరణలో వెంకట్ పాత్ర ఎంతో ప్రముఖమైనది ఆయన చేసిన కృషి స్థానిక ప్రజల్లోకి విశ్వాసాన్ని తీసుకువచ్చింది.ముఖ్యంగా గ్రామస్థాయిలో శాంతి స్థిరీకరణ, వివాదాలను సామరస్యంగా పరిష్కరించడం మంగళగిరి పోలీసింగ్ కు ఆదర్శంగా నిలిచింది ప్రశంస పత్రం లభించడం పై ఎస్ ఐ వెంకట్ హర్షం వ్యక్తం చేశారు ప్రజలకు మెరుగైన సేవలందించడానికి మరింత కృషి చేస్తానని ఈ సందర్భంగా వెంకట్ తెలిపారు.మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది కృషిని డీఎస్పీ మురళీ కృష్ణ, రూరల్ సీఐ శ్రీనివాసరావు ప్రశంసించారు ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడంలో వారి పనితీరు అభినందనీయమని వారు తెలిపారు వివిధ నేరాల అదుపు, కేసుల విచారణలో పోలీస్ సిబ్బంది చూపిన నిబద్ధత, బాధ్యతాభావాన్ని వారు ప్రత్యేకంగా ప్రశంసించారు.

# పేదరికం లేని సమాజాన్ని నిర్మించటమే p-4 పథకం ముఖ్య ఉద్దేశం.. ఈవో ఆర్ డి అన్నమ్మ

వెలిగండ్ల,
పేదరికం లేని సమాజం నిర్మించడం కోసం %జూ%-4 పథకం లో సంపన్నులుగా ఉన్నవారు భాగస్వాములై సహాయ సహకారాలు అందించాలని శనివారం మొగల్లూరు గ్రామ సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్ సుదర్శన్ అధ్యక్షతన జరిగిన గ్రామ సభలో ఈఓఆర్డి ఒంగోలు అన్నమ్మ పాల్గొని మాట్లాడారు. గ్రామపంచాయతీలో అట్టడుగును ఉన్న పేద ప్రజలు ఎంతమంది అనేది మనము ఒక సర్వేను తయారుచేసి అందులో %జూ%-4 పథకానికి అర్హులను గుర్తించి ఉన్నత స్థాయిలో ఉన్నవారు దిగువ స్థాయిలో జీవిస్తున్న కుటుంబాలకు ఆర్థిక సహాయంతో పాటు ఇతర అంశాలలో సహాయం చేసి వారిని పై స్థాయికి తీసుకురావడమే దీని ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు బైశాని సుబ్రహ్మణ్యం, పార్టీ నాయకులు పల్నాటి గోపాల్ రెడ్డి, ఎస్.కె మౌలానా ఆజాద్, బూత్ కన్వీనర్లు సంధాని భాష, సోమిశెట్టివెంకట సుబ్బారావు, క్లస్టర్ ఇంచార్జి బైశాని మనోహర్, బూత్ కో కన్వీనర్ నరసింహనాయుడు, విఆర్ఓ నర్సయ్య, వెలుగు యానిమేటర్ నాగలక్ష్మి,సచివాలయ సిబ్బంది, వీరితోపాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.